



HAPPY Independence DAY

# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

శనివారం 04-10-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# జోహార్.. ఆర్డీఆర్

- తుంగతుర్తికి చేరిన రాంరెడ్డి దామోదర్‌రెడ్డి పార్థివదేహం
- అంతకుముందు సూర్యాపేటలో భారీ ర్యాలీ
- కన్నీటి పర్యంతమైన పార్టీ కార్యకర్తలు, అభిమానులు, అనుచరులు
- నేడు వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలు
- నేడు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు
- ప్రముఖుల నివాళి

4లో



సూర్యాపేట : మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాంరెడ్డి దామోదర్‌రెడ్డి (ఆర్డీఆర్) మరణవార్త విని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఆయన అభిమానులు శోకసంద్రంలో మునిగిపోయారు. అనారోగ్యంతో చికిత్స పొందుతూ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ఈనెల 2వ తేదీ రాత్రి 10.10 గంటలకు దామోదర్‌రెడ్డి మృతిచెందిన విషయం విదితమే. ఆయన పార్థివదేహాన్ని శుక్రవారం సూర్యాపేటకు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన పార్థివదేహాన్ని అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సందర్శించి కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. పెద్దపులి లాంటి దామన్నకు ఎవరూ సాటిరారని, దేవుడు తమకు అన్యాయం చేసి మా నాయకున్ని తీసుకెళ్లాడని దుఃఖించారు. జోహార్ దామన్న అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశార

# పండుగ పూట విషాదం..

- నల్లగొండ జిల్లా దేవరచర్ల గ్రామంలో ఘటన
- స్నానం చేసేందుకు నీటిలో మునిగి ఒకరు..
- కాపాడేందుకు వెళ్లి మరో ఇద్దరు మృతి



2లో




# 'విలువలతో కూడిన వృద్ధి'కి కేరాఫ్ తెలంగాణ

- పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని ఆహ్వానం
- 'జీటో కనెక్ట్ 2025' ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు

# పండుగ పూట విషాదం..

చందంపేట, అక్టోబర్ 3 : దసరా పండుగ సందర్భంగా తుల్జా భవాని అమ్మవారికి మొక్కులు చెల్లించేందుకు వచ్చి ముగ్గురు మృత్యువాత పడిన ఘటన నల్లగొండ జిల్లా చందంపేట మం డలం దేవరచర్ల గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం%ూ%చందంపేట మండలం దేవరచర్ల గ్రామంలో తుల్జా భవాని అమ్మవారిని దర్శించుకొని మొక్కు లు చెల్లించుకునేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తెనాలికి చెందిన కేతావత్ రాము(32), వినుకొండ పరిధిలోని బొల్లపల్లి మం డలం గండిగనుముల గ్రామానికి చెందిన వాంకుడావత్ బాలాజినాయక్ కుమారుడు వాంకుడావత్ పూర్ణ గోపాలభరత్ (22), అవనిగడ్డకు చెందిన జటావత్ నాగేశ్వర్‌రావు, నాగమణిల ఏకైక కుమారుడు ఉమాసాయికాంత్(11)తో పాటు పలు కుటుంబాలు సెప్టెంబర్ 30న రాత్రి ఇక్కడికి వచ్చారు. ఈ నెల 1న దేవరచర్లలో కృష్ణా నది వెనుక డిండి ప్రాజెక్టు జలాలు కలిసే వాగులో స్నానం ఆచరించి.. అమ్మవారికి పూజలు చేశా రు. దసరా రోజు పూజ ముగించుకొని తిరుగు ప్రయాణమయ్యేందుకు చివరగా వాగులో స్నానం చేయడానికి వెళ్లారు. మొదట ఉమా సాయికాంత్ స్నానం చేసేందుకు వాగులోకి దిగాడు. లోతు గుర్తించలేక నీట మునిగిపోయాడు. ఉమా సాయికాంత్‌ను రక్షించేందుకు కేతావత్ రాము, పూర్ణ గోపాల భరత్ నీటిలోకి దిగారు. వీరెవ్వరికీ ఈత రాకపోవడం వాగు లోతు అంచనా వేయలేక ముగ్గురూ నీట మునిగి మృత్యువాతపడ్డారు. సమాచారం అందుకున్న డిండి సీఐ బీసన్న, చందంపేట ఎస్ఐ లోకేశ్ ఘటనా స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టారు. గురువారం (పండుగరోజు) రాము, పూర్ణ గోపాల భరత్‌ల మృతదేహాలు, శుక్రవారం ఉమా సాయికాంత్ మృతదేహం లభ్యమైంది. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ఏరియా దవాఖానకు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

**కడుపుకోత మిగిల్చిన విషాదం**

దేవరచర్ల ఘటనలో మృతి చెందిన ముగ్గురు మృతుల్లో వాంకుడావత్ పూర్ణ గోపాలభరత్ చిన్నతనంలోనే తల్లి మరణించింది. తండ్రి కుమారుడిని డాక్టర్ చేయాలనే తలంపుతో కష్టపడి ఎం బీబీఎస్ చేయిస్తున్నాడు. ప్రస్తుతం ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న పూర్ణ గోపాల భరత్ మృతితో ఆ తండ్రి గుండెలవిసేలా రోధిస్తున్నాడు. ఉమాసాయికాంత్ వారి వంశం లో ఏకైక మగ సంతానం కావడంతో అల్లారుముద్దుగా పెరిగాడు. ఏకైక కుమారుడు విగతజీవిగా మారడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తెనాలి ప్రాంతంలో ఓ హోటల్‌లో పని చేస్తున్న కేతావత్ రాము మరణంతో భార్య, ఇద్దరు కుమారులు కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయారు.

# ముంపు ప్రాంతాల్లో అంటువ్యాధుల ముప్పు

ముంపు ప్రాంతాల్లో అంటు వ్యాధులు ప్రబలకుండా సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా వరదలు వచ్చినప్పుడు ప్రభావిత ప్రాంతాల్లో అంటు వ్యాధులు వ్యాపించే అవకాశాలు ఎక్కువ. అంతే కాకుండా నీరు కలుషితం కావడం వల్ల డయేరియా, కామెర్లు తదితర వ్యాధులు కూడా వచ్చే అవకాశాలు ఉంటాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక వైద్యశిబిరాలను ఏర్పాటు చేసి, అంటు వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి. 2020లో వరదలు వచ్చినప్పుడు నాటి ప్రభుత్వం ముంపు ప్రాంతాల్లో దాదాపు నెల రోజుల పాటు ప్రత్యేక వైద్యశిబిరాలు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. కానీ ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్‌కు మాత్రం ప్రజల ఆరోగ్యంపై ఏమాత్రం పట్టింపు లేకుండా పోయిందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**వరదలు వచ్చి..**

నగరంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో గత నెల 25రాత్రి మూసీనది గేట్లు తెరిచిన విషయం తెలిసిందే. దీంతో గత నెల 26 సాయంత్రం వరకు మూసీ నది ఉధృతంగా ప్రవహించడంతో నదీ పరీవాహక ప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. ముఖ్యంగా మలక్‌పేట పరిధిలోని మూసానగర్, శంకర్‌నగర్, అంబేద్కర్ నగర్, వినాయక వీధి, మూసారాంబాగ్ తదితర ప్రాంతాలన్నీ పూర్తిగా నీట మునిగాయి.దదీంతో స్థానిక బస్తీలు, కాలనీలలోని ప్రజలు కట్టు బట్టలమీదా నివాసాలు విడిచి బయటకు రావాల్సి వచ్చింది. ఇదిలా ఉండగా ప్రభావిత ప్రాంతాల్లో వరద నీటితో కొట్టుకొచ్చిన చెత్త చెదారం, బురద పేరుకుపోయి దోమలు విజృంభిస్తున్నాయి. అంతే కాకుండా వరద తీవ్రత కారణంగా అక్కడ ఉన్న మంచినీటి వ్యవస్థలన్నీ కలుషితమైనట్లు స్థానిక ప్రజలు వాపోతున్నారు. అయితే వరదలు వచ్చి, వారం రోజులు గడిచినా అక్కడ ఎలాంటి పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టలేదు.

**హెల్త్ క్యాంపుల ఊసే లేదు..**

వరద ప్రభావిత ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన చర్యలపై అటు ఆరోగ్యశాఖ అధికారులుగాని, ఇటు ప్రభుత్వం గాని చర్యలు తీసుకోకపోవడం బాధాకరం. వరదలు వచ్చినప్పుడు ముంపు ప్రాంతాల్లో తీసుకోవాల్సిన చర్యలపై కనీసం వైద్య, ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్షించకపోవడంపై గమనార్హం. ఒక పక్క సీజనల్ వ్యాధులు విజృంభిస్తుండగా మరో పక్క వరదలతో అంటువ్యాధుల వ్యాప్తి పొంచి ఉన్నా, సంబంధిత అధికారులు కనీసం వరద ప్రభావిత ప్రాంతాల్లో హెల్త్ క్యాంప్‌లు కూడా ఏర్పాటు చేయలేదని స్థానికులు మండిపడుతున్నారు. %వరదల కారణంగా ప్రభావిత ప్రాంతాల్లో దోమలు విజృంభిస్తున్నాయని, దోమల నివారణకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమైనట్లు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక పక్క వరదలతో సర్వం కోల్పోయి, ఇబ్బందుల్లో ఉంటే మరో పక్క అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయని జనం ఆవేదన చెందుతున్నారు. వరదల కారణంగా పేరుకుపోయిన బురద, మురుగు కారణంగా దోమలు బెడద పెరిగిందని, దీంతో డెంగీ, మలేరియా, చికున్‌గున్యా వంటి విష జ్వరాలు ప్రబలే ప్రమాదం లేకపోలేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని అంటున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ముంపు ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాలతో పాటు దోమల నివారణ చర్యలు, అంటు వ్యాధులు ప్రబలకుండా వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



# ‘విలువలతో కూడిన వృద్ధి’కి కేరాఫ్ తెలంగాణ:

**హైదరాబాద్: అక్టోబర్ 3:** విలువలతో కూడిన వృద్ధి’కి కేరాఫ్ గా, తెలంగాణ దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా మారిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. పారిశ్రామికాభివృద్ధికి అత్యంత అనుకూలంగా ఉన్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను కోరారు. జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్(జీటో) హైదరాబాద్ ఛాప్టర్ ఆధ్వర్యంలో హైటెక్స్, హెచ్ఐసీసీలలో మూడ్రోజుల పాటు నిర్వహించనున్న ‘జీటో కనెక్ట్ 2025’ను కేంద్ర మంత్రులు రాజ్ నాథ్ సింగ్, కిషన్ రెడ్డితో కలిసి శుక్రవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ… ఒకప్పుడు పారిశ్రామికవేత్తలు ప్రభుత్వాలిచ్చే రాయితీలు, ప్రోత్సాహకాలను చూసే పెట్టుబడులు పెట్టేవారన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఇప్పుడు వారి ఆలోచన తీరు కూడా మారిందన్నారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకుంటున్నారన్నారు. ముఖ్యంగా వృద్ధి నైతికమైనదా, సమ్మిళితమైనదా, సుస్థిరమైనదా..? అని అధ్యయనం చేసిన తర్వాతే అడుగు ముందుకేస్తున్నారన్నారు. భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా, భవిష్యత్తునే తెలంగాణ నిర్మిస్తోందన్నారు. తెలంగాణ అవకాశాల ఖని అని, పరిశ్రమల ఏర్పాటుకు ఇతర రాష్ట్రాలతో పోలిస్తే అత్యంత అనుకూల పరిస్థితులున్నాయని వివరించారు. ఇతర ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టే ముందు ఒక్కసారి తెలంగాణలో పర్యటించిన తర్వాత నిర్ణయం తీసుకోవాలని కోరారు. జైన సమాజం ‘సేవా’ స్ఫూర్తిని, తెలంగాణ ఇన్నోవేషన్ ఎకో సిస్టమ్ తో అనుసంధానిస్తే ప్రపంచం కోరుకుంటున్న నైతిక వృద్ధి నమూనా ఆవిష్కృతమవుతుందన్నారు. నిజమైన యూనికార్న్ అంటే బిలియన్ డాలర్ల విలువ కాదని, లక్షలాది మంది జీవితాలను ప్రభావితం చేయడమని యువ పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలకు సూచించారు. కార్యక్రమంలో ప్రముఖ యోగా గురువు రాందేవ్ బాబా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, జీటో హైదరాబాద్ ఛాప్టర్ ప్రతినిధులు రోహిత్ కొఠారి, లలిత్ చోప్రా, విశాల్ అంచాలియా, బీఎల్ భండారీ, సుశీల్ తదితరులు పాల్గొన్నారు.

# సొంత పెద్దనాన్న వేధింపులు.. బాలిక ఆత్మహత్య

హైదరాబాద్ : పెద్దనాన్న నుంచి వేధింపులు భరించలేక ఓ బాలిక ఆత్మహత్య పాల్పడింది. ఈ ఘటన కొంపల్లి పరిధిలోని పోచమ్మగడ్డ ప్రాంతంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. పేట్ బషీరాబాద్ పోలీసుల కథనం ప్రకారం.. నిజామాబాద్ జిల్లాలోని వర్ని ప్రాంతానికి చెందిన దంపతులు బతుకుదెరువు కోసం కొంపల్లిలో నివాసం ఉంటున్నారు. వీరి పెద్ద కుమార్తె(17) సుచిత్ర సమీపంలోని ఓ కార్పొరేట్ కాలేజీలో ఇంటర్ సెకండియర్ చదువుతుంది. బాలిక తండ్రి గతేడాది రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు. అంతకు ముందు తన అన్నతో కలిసి ఆయన మేడ్చల్‌లో ఫైనాన్స్ వద్ద రుణం తీసుకున్నారు. దీంతో తరచూ తన తమ్ముడి ఇంటికి వచ్చినప్పుడల్లా బాలికను వేధించేవాడు. వాటిని తట్టుకోలేక మనోవేదనకు గురైన బాలిక ఇంట్లో ఉరేసుకుని సూసైడ్ చేసుకుంది. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# దుర్గామాత కృప వల్ల సమస్త మానవాళి సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో విలసిల్లాలి

**చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి**

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

**కూకట్ పల్లి, అక్టోబర్ 03 (క్రైమ్ మిర్రర్) :** విజయదశమి పురస్కరించుకొని సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయంలోని అమ్మవారిని టిపిసిసి అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారులు వేద మంత్రలతో ఆశీర్వదించి, తీర్ధ ప్రసాదాలు అందచేశారు. శ్రీ శ్రీ శ్రీ భూలక్ష్మి ఆలయ కమిటీ చైర్మన్ విశాల్ సూదం, శ్రీశ్రీ చిత్తరమ్మ, రామాలయం ఆలయ కమిటీ చైర్మన్ మాధవరం శ్రీనివాసరావు ఆహ్వానల మేరకు అమ్మవార్లను దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో దసరా పండుగ జరుపుకోవాలని అన్నారు. విజయ దశమి పండుగ సందర్భంగా నియోజక వర్గ ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి, దుష్టశక్తుల మీద దైవ శక్తులు సాధించిన విజయానికి గుర్తుగా ఈ పండుగ జరుపుకుంటామన్నారు. జగన్మాత




ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలన్నారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని, అన్నింటా విజయాలు సిద్ధించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోహిత్, అరుణ్ గౌడ్, కృష్ణ, కృష్ణ రావు (బాల), నరేష్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్ముడి అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**దేశ అభివృద్ధి కోసం గాంధీజీ తత్వాలను ఆచరణలో పెట్టడమే నిజమైన నివాళి**

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

**కూకట్ పల్లి, అక్టోబర్ 03 (క్రైమ్ మిర్రర్) :** జాతిపిత మహాత్మా గాంధీ 156వ జయంతి పురస్కరించుకొని కెపిహెచ్బి కాలనీ రోడ్ నెంబర్ 1లోని గాంధీజీ విగ్రహం వద్ద డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శేరి సతీష్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ దేశం స్వాతంత్ర్యం సాధించడంలో మహాత్మా గాంధీ పాత్ర అపూర్వమైందని, ఆయన అహింసా సిద్ధాంతం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమైందని పేర్కొన్నారు. సత్యం, అహింస, సహనం అనే విలువలను గాంధీ ప్రజలకు బోధించారని, ఆ బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. అహింసే ఆయుధంగా శాంతి, సహనమే అతని మార్గంగా సత్యం, ధర్మమే ఆయన నినాదంగా దేశానికి స్వాతంత్రం అందించిన మహనీయులు మహాత్మా గాంధీ. ఆయన వేసిన పునాదులతోనే ఈ రోజు దేశంలో శాంతి, విభిన్న వర్గాల సమైక్య జీవన విధానం కొనసాగుతుంది. ప్రస్తుత సమాజంలో గాంధీ సిద్ధాంతాలు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయని, దేశ అభివృద్ధి కోసం గాంధీ తత్వాలను ఆచరణలో పెట్టడం ద్వారానే నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని అన్నారు. ఆయన



సూచించిన మార్గంలో నడుస్తూ భిన్నత్వంలో ఏకత్వంగా అన్ని వర్గాల సమైక్య జీవన విధానాన్ని నిలబెట్టుకుంటూ దేశాన్ని ముందుకు నడిపిద్దామని అన్నారు. నేటి యువతకు గాంధీజీ సిద్ధాంతాలను, ఆదర్శాలను పాటించాలనే సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, గొట్టిముక్కల జస్వంత్ రావు, మేకల మైకేల్, సంజీవ రావు, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, డైరెక్టర్ ఫణీంద్ర, పొడుగు అప్పారావు, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సంధ్య, రాజేష్, దేవసహాయం రవి, శ్రీధర్ చారి, రామకృష్ణ, అరవింద, వనజ, వాణి, దీప్తి, స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఆయుధ పూజలు





**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని పోలీసు కమిషనర్ సునీల్ దత్ ఆకాంక్షించారు. గురువారం జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీసు కమిషనర్ ఆయుధ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ మాట్లాడుతూ విజయాన్ని చేకూర్చే విజయదశమి పర్వదినాని పురస్కారించుకొని జిల్లాలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని, పోలీసుల గౌరవం, కీర్తిప్రతిష్టలు పెంపొందించాలని ఆకాంక్షించారు. శక్తికి ప్రతీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో ప్రతి ఆయుధానికి ఎంతో శక్తి కలిగి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రామానుజం, అడిషనల్ డీసీపీ(ఏఆర్) కుమారస్వామి, SB ACP మహేష్, ARACP సుశీల్ సింగ్, RI లు కామరాజు, శ్రీశైలం, సురేష్, సాంబశివరావు,నాగుల్ మీరా, సిఐ రామకృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షురాలిగా గట్టు కరుణ



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా :** తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షురాలిగా గట్టు కరుణ నియమితులయ్యారు. తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన జాగృతి రాష్ట్ర కమిటీని, జిల్లా కమిటీలు అనుబంధ కమిటీలను శుక్రవారం ప్రకటించారు. గతంలో జిల్లా మహిళా అధ్యక్షురాలుగా పలు సేవా కార్యక్రమాలలో గట్టు కరుణ చురుకుగా పాల్గొని జాగృతి బలోపేతానికి కృషి చేశారు. అందుకే కరుణ కు జిల్లా అధ్యక్ష పదవి దక్కింది. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కోసం పోరాడుతున్న కవిత...కరుణ చేసిన కృషిని గుర్తించి బీసీ బిడ్డనైన ఆమెకు జిల్లా అధ్యక్ష పదవిని కట్టబెట్టారు. ఈ సందర్భంగా కరుణ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో పదవిని ఇచ్చిన కవితక్కకు కృతజ్ఞతలు తెలిపారు.. జాగృతి బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు గట్టు కరుణకు జి.సుందర్, డాక్టర్ యం యస్ చిన్ని, వసంత్, యం స్వరూపరాణి, అరుణ శ్రీ, ఆశా జ్యోతితో పాటు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో కన్నుల పండుగగా దసరా మహోత్సవాలు

**బాణసంచా కాల్చి రావణాసురుని బొమ్మను దహనం చేసిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**

**కూకట్ పల్లి, అక్టోబర్ 03 (క్రైమ్ మిర్రర్) :** దసరా పర్వదిన శుభసందర్భంగా శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని అంబిర్ చెరువు కట్టమీద, శివమ్మా కాలనీ రామాలయం వద్ద గురువారం రాత్రి డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో దసరా పండుగ ఉత్సవాలను అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ దసరా మహోత్సవానికి శేర్లింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఉత్సవాల్లో భాగంగా జమ్మిచెట్టుకు పూజ చేసి, బాణసంచా కాల్చి, రావణాసురుని బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపుడి గాంధీ మాట్లాడుతూ ఈ విజయదశమి మీకు కొత్త విజయాలు, ఆనందాలు, ప్రేమలు, ఉత్సాహం తీసుకురావాలని, ఆ దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటూ అందరికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియచేసారు. కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగానే ఈసారికూడా దసరా పండుగ ఉత్సవాలను పెద్దఎత్తున నిర్వహించుకునేందుకు సహకరించిన ప్రతిఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియచేసారు. డివిజన్ ప్రజలందరికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.





## స్వాతంత్రం సాధించడంలో మహాత్మా గాంధీ పాత్ర అపూర్వం

### హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు

**కూకట్ పల్లి, అక్టోబర్ 03 (క్రైమ్ మిర్రర్) :** భారతదేశ స్వాతంత్రం సాధించడంలో మహా మహాత్మా గాంధీ పాత్ర చిరస్మరణీయమని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ రామ్ నగర్ కాలనీ లో జాతిపిత మోహన్ దాస్ కరంచంద్ గాంధీ 156వ జయంతి సందర్భంగా నాయకులు, కాలనీ వాసులతో కలసి హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత జాతి స్వేచ్ఛా వాయువులు పీల్చుకునేందుకు పోరాడిన త్యాగధనులలో మోహన్ దాస్ కరంచంద్ గాంధీ ప్రథములని గుర్తు చేసుకుని ఘనంగా సంత్కరించి జోహార్లు అర్పించాం అని, యువత మంచి స్ఫూర్తిదాయకమైన ఆలోచనలతో, గొప్ప గొప్ప లక్ష్యాలతో ముందుకువచ్చి దేశ, రాష్ట్ర, ప్రాంత అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలోభారతదేశ నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## దోనిపాములలో పూజలో పాల్గొన్న టామ్ రెడ్డి

**చండూరు, క్రైమ్ మిర్రర్:** చండూర్ మండలం దోనిపాముల గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాతను శుక్రవారం టీఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొబ్బల వెంకట్ రామ్ రెడ్డి(టామ్ రెడ్డి) దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నవరాత్రి ఉత్సవాలకు సహకరించినందుకు కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించడమైనది.



## భారత ప్రధాని మోదీ సేవలు.... దేవి నవరాత్రుల ముగింపు సందర్భంగా భక్తులకు పరమాన్నం పంచిన శంకర్ పల్లి సేవా ఫౌండేషన్



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** విజయదశమి శుభాకాంక్షలు తెలుపుతూ దేవి శరన్నవరాత్రుల నిమజ్జనంను పురస్కరించుకొని భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రజా పాలన సేవా కార్యక్రమాలలోని భాగంగా శు క్రవారం నాడు శంకరపల్లి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తాలో విజయ మిల్క్ పాయింట్ వద్ద భక్తులకు పరమాన్నంను పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవ ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్ నరేష్ కుమార్, వేనేంద్ర , వైస్ ప్రెసిడెంట్ జయరాం రెడ్డి కార్తీక్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కరాటే రవీందర్ యాదవ్ వైభవ్ దత్తు వెంకటేష్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూ నేడు భారతదేశం అగ్రగామిగా ప్రపంచ దేశాలను సైతం ఆశ్చర్యపరిచేలా అభివృద్ధి అయ్యిందంటే అది కేవలం భారత ప్రధాని మోడీ వల్లనే అన్నారు. ఈ నెల 17వ తేదీ ఆయన పుట్టిన రోజును పురస్కరించుకొని భారతదేశం అంతా విదేశాలలో కూడా సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది . ఆరెళ్ల గా రేషన్ బియ్యం ను ఉచితంగా పంపిణీ చేస్తున్న నరేంద్ర మోడీ నిస్వార్థ సేవ కోసం సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రుచికరమైన పరమాన్నంను పెట్టడం సేవ ఫౌండేషన్ గొప్పగా భావిస్తుందన్నారు.

## జోహార్.. ఆర్డీఆర్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లో నివాళులర్పించిన అనంతరం రాంరెడ్డి దామోదర్‌రెడ్డి పార్థివదేహాన్ని ప్రత్యేక అంబులెన్స్‌లో శుక్రవారం సూర్యాపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (రెడ్‌హౌస్)కు తీసుకొచ్చారు. తమ అభిమాన నాయకున్ని చూసేందుకు పార్టీ కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువకులు వేలాది మందిగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి వేలాది మందిగా తరలివచ్చారు. ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల వద్ద మధ్యాహ్నం 3గంటల నుంచే ప్రజలు వేచిచూశారు. మరికొందరు రెడ్‌హౌస్ వద్ద బారులుదీరారు. సాయంత్రం 5.15 గంటలకు ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాలకు చేరుకుంది. దామోదర్‌రెడ్డి పార్థివదేహం ఉన్న ప్రత్యేక అంబులెన్స్ ముందుభాగంలో కుమారుడు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి కూ ర్చుని తన తండ్రిని చూసేందుకు వచ్చిన జనాన్ని చూస్తూ కన్నీటి పర్యంతమయ్యారు. ఎస్వీ ఇంజనీరింగ్ నుంచి కొత్తబస్టాండ్ మీదుగా ర్యాలీ గా పార్థివదేహాన్ని రెడ్‌హౌస్‌కు తీసుకెళ్లారు. వేలాది మంది అభిమానులు పాల్గొనడంతో రహదారులన్నీ జనసంద్రంగా మారాయి. అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి కడసారి తమ అభిమాన నాయకున్ని చూసి కన్నీటి పర్యంతమయ్యారు. రాత్రి పొద్దుపోయిన తర్వాత రాంరెడ్డి దామోదర్‌రెడ్డి పార్థివదేహాన్ని ప్రత్యేక అంబులెన్స్‌లో తుంగతుర్తికి తరలించారు. అక్కడ ప్రజల సందర్శనార్థం ఉంచిన తర్వాత శనివారం మధ్యాహ్నం 12గంటలకు ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఇందుకోసం ఆర్డీఆర్ గడీ పక్కనే పామాయిల్ తోటలో మహా ప్రస్థానం కోసం ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవరావు, డీఎస్పీ ప్రసన్నకుమార్‌లు అంత్యక్రియల కోసం చేపట్టిన పనులను పర్యవేక్షించారు. సూర్యాపేటలో జరిగిన ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే వేదాపు వెంకయ్య, సీపీఎం నేత జూలకంటి రంగారెడ్డి పాల్గొన్నారు. సూర్యాపేటలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (రెడ్ హౌస్)లో దామోదర్‌రెడ్డి పార్థివదేహానికి అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రామచందర్ నాయక్, రాష్ట్ర మంత్రి సీతక్క శుక్రవారం రాత్రి పూలమాల వేసి నివాళు లర్పించారు. అలాగే మాజీ మంత్రి, సీనియర్ నాయకుడు కుందూరు జానారెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు వేదాసు వెంకయ్య, జూలకంటి రంగారెడ్డి, సంకినేని వెంకటేశ్వరరావు, గాదరి కిషోర్, చిరుమర్తి లింగయ్య, దోసపాటి గోపాల్, వివిధ పార్టీల నాయకులు చెరుకు సుధాకర్, బడుగుల లింగయ్య యాదవ్, పిట్ట రాంరెడ్డి, మల్లు లక్ష్మి, మల్లు నాగార్జున రెడ్డి నివాళులర్పించారు. వీరివెంట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ తదితరులు సర్వోత్తమ్‌రెడ్డి వెన్నంటే ఉన్నారు.



## రోడ్డు ప్రమాదం.. అన్నదమ్ములు మృతి



**తుంగతుర్తి క్రైమ్ మిర్రర్:** సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం బండరామారం స్టేజి వద్ద శుక్రవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బైక్ అదుపు తప్పి అన్నదమ్ములు మృతి చెందారు. మృతులు తిరుమలగిరి మండలం మాలిపురానికి చెందిన వేముల నాగరాజు (26), వేముల కార్తీక్ (24)గా గుర్తించారు. నాగరాజు హైదరాబాద్ లో కానిస్టేబుల్గా పని చేస్తున్నారు. తుంగతుర్తిలోని అమ్మమ్మ ఇంటికి దసరాకు వచ్చి తిరిగి వెళ్తుండగా ఈ విషాదం చోటుచేసుకుంది. బండ రామారం స్టేజ్ వద్ద బైక్ అదుపుతప్పి కింద పడడంతో కార్తీక్ అక్కడికక్కడే మరణించినాడు నాగరాజు ను హైదరాబాద్ హాస్పిటల్ తరలించగా అక్కడ మృతి చెందిన పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## భక్తిశ్రద్ధలతో దుర్గామాత నిమజ్జన వేడుకలు

**మందమర్రి టౌన్ అక్టోబర్ 03 క్రై మిర్రర్ :** మందమర్రి పట్టణంలోని రెండవ జూన్ శ్రీశ్రీశ్రీ లక్ష్మీ కనకదుర్గ ఆలయ మండపంలో తొమ్మిది రోజుల నవరాత్రుల ఉత్సవాలను పూర్తిచేసుకుని కాలనీవాసులు మహిళలు భవాని మాల ధరించినవారు శుక్రవారం దుర్గామాతను ఘనంగా మేళ తాళాలతో హారతి కర్పూలతో నిమజ్జనానికి పంపించడం జరిగిందని ఆలయ పెద్దలు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దసరా నవరాత్రులలో 9 రోజుల పాటు అమ్మలుగన్న అమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మను భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించామని తెలిపారు. ఈ అమ్మవారిని పూజించిన వారికి అష్టైశ్వర్యాలు చేకూరుతాయని ఈ రోజులలో అమ్మ తమను చల్లగా చూడాలని, చేపట్టిన పనులలో విజయం అందించాలని కనకదుర్గమ్మనుభక్తుల కోరుకున్నారని అన్నారు.నవరాత్రుల్లో అమ్మవారినిసంపెంగ, మందారం, కదంబం మల్లెలు రకరకాల పువ్వులతో పూజలు చేశామని చెప్పారు. అలాగే మంచి గంధం, కర్పూరం వంటి షోడశోపచారములతో పూజలు చేశామనారు. కొబ్బరి, అరటి, నారింజ, దానిమ్మ, పనస, మొదలైన ఫలాలతో, భక్ష్య, భోజ్య, లేహ్య, పానీయాలతో, అన్నపాయసాలతో, ధూప దీపాలతో, స్తోత్రాలతో, అష్టోత్తర శతనామావళిలతో, లలితా సహస్ర నామావళితో, నమస్కృతులతో తొమ్మిది రోజుల పాటు అమ్మను ఏకాగ్రమైన మనస్సుతో పూజలు నిర్వహించడం జరిగిందని తెలియజేశారు.



# రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

మేడ్చల్, అక్టోబరు 3: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోజరిగింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం పోతారం గ్రామానికి చెందిన బడికోల్ భాస్కర్ రెడ్డి కుటుంబం మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని జమున వెంచర్లో నివాసం ఉంటుంది. భాస్కర్ రెడ్డి కుమారుడు అజయ్ రెడ్డి(21) డిగ్రీ చదువుతూ తండ్రి నిర్వహించే వ్యాపారంలో చేదోడువాదోడుగా ఉంటున్నాడు. గురువారం దసరా పండుగ సందర్భంగా కాళ్లకల్లో ఉన్న స్నేహితులను కలిసేందుకు బైక్పై వెళ్లాడు. రాత్రి 10.30 గంటల ప్రాంతంలో తిరిగి వస్తుండగా రేకుల బావి ప్రాంతానికి సమీపంలో వాహనం అదుపు తప్పి, గుంతలో పడిపోయాడు. ఈ ఘటనలో అజయ్రెడ్డికి తీవ్ర గాయాలై, అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



**మరో ఘటనలో బాలుడు దుర్మరణం..**

కందుకూరు, అక్టోబర్ 3: రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి చెందగా తల్లికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల పరిధిలోని సలార్పూర్ గ్రామానికి చెందిన నానావత్ దేవేందర్, భార్య శిరీష, కుమారులు సాత్విక్ రాథోడ్ ( 3), ప్రణీత్ (1.5)తో కలిసి బైక్పై మహేశ్వరం మండలం హర్షగూడ గ్రామానికి వెళ్లి తిరిగి ఇంటికి.. హైదరాబాద్- శ్రీశైలం రహదారిపై వస్తుండగా కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని జియో పెట్రోల్ బంక్ వద్ద కడ్తాల్ వైపు నుంచి కందుకూరు వైపు వస్తున్న కారు ఎదురుగా వీరి బైక్ను ఢీ కొట్టగా ప్రమాదంలో తీవ్రగాయాలు కావడంతో సాత్విక్ రోథోడ్ అక్కడికక్కడే మృతి చెందాడు. తల్లి శిరీషకు రెండు కాళ్లు విరిగాయి. దేవేందర్, చిన్నకుమారుడికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆర్టీవో చలాన్ పేరుతో ఏపీకే ఫైల్స్

**ప్రభుత్వ సంస్థల పేర్లను వాడుతున్న సైబర్నేరగాళ్లు**

**క్షణాల్లో బ్యాంకు ఖాతాలు ఖాళీ చేస్తున్న వైనం**

**ప్రతి రోజూ సైబర్ఠాణాల్లో బాధితుల ఫిర్యాదులు**



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** సెల్ఫోన్కు మేసేజ్ వచ్చిందంటే అందులో ఏముందో అని చాలా మంది ఓపెన్ చేస్తుంటారు. దీనినే సైబర్ నేరగాళ్లు అవకాశంగా తీసుకుంటున్నారు. ఆర్టీవో చాలన్. ఏపీకే, హెచ్డబ్ల్యూఎస్ఎస్బీ. ఏపీకే, పీఎం కిసాన్. ఏపీకే ఇలా వివిధ రకాలైన ప్రభుత్వ గుర్తింపున్న సంస్థలు, పథకాల పేరుతో వైరస్తోఏపీ ఎక్స్టెన్సన్తో కూడిన ఫైల్స్ను పంపిస్తూ సామాన్యుల బ్యాంకు ఖాతాలను ఖాళీ చేస్తున్నారు. ఇలాంటి ఫిర్యాదులు ప్రతి రోజూ సైబర్ఠాణాలకు వస్తున్నాయి. ఏపీకే ఫైల్స్తో సెల్ఫోన్ను హ్యాకింగ్ చేసే వైరస్తో కూడిన సాఫ్ట్వేర్ను పంపిస్తూ ఫోన్లను హ్యాక్ చేస్తున్నారు. హ్యాక్ చేసిన ఫోన్లలోని ఓటీపీలను తెలుసుకుంటూ బ్యాంకు ఖాతాలు, క్రెడిట్ కార్డుల్లోని నగదును సైబర్నేరగాళ్లు ఈజీగా ఖాళీ చేస్తున్నారు. కొన్నిసార్లు బాధితులకు తెలియకుండానే ఖాతాలు ఖాళీ అవుతున్నాయి. ఖాతాలు ఖాళీ అయిన తరువాత చాలా మంది బాధితులు పోలీస్స్టేషన్లలో ఫిర్యాదులు చేస్తూ తమకు ఓటీపీ రాలేదంటూ చెబుతున్నారు. కొన్ని సందర్భాల్లో తమ సెల్ఫోన్లకు వచ్చిన ఓటీపీలను బాధితులే స్వయంగా సైబర్నేరగాళ్లకు చెబుతున్న ఘటనలుంటున్నాయి. సైబర్నేరగాళ్ల చేతిలోకి ఫోన్ యాక్టివిటీ మొత్తం వెళ్తుండడంతో ఖాతాలను నేరగాళ్లు ఈజీగా ఖాళీ చేస్తున్నారు. బాధితులకు పేరున్న ప్రభుత్వ స్కీమ్లు, సంస్థల పేర్లతో మేసేజ్లు వస్తుండడంతో అందులో ఏమో ఉందనే ఉద్దేశంతో వాటిని క్లిక్ చేస్తున్నారు. ఇంటర్నెట్లో వివిధ పనుల కోసం బాధితులు శోధిస్తుంటారు. ఇలాంటి వారి డాటానుకూడా సైబర్నేరగాళ్లు సేకరిస్తున్నారు.

**సాధారణంగా సాఫ్ట్వేర్ అప్డేట్ చేయడం..**

సాధారణంగా సాఫ్ట్వేర్ అప్డేట్ చేయడం, సాఫ్ట్వేర్ తయారు చేసే క్రమంలో రెండు వేరు వేరు ఫైల్స్ను, రెండు మాడ్యుల్స్ను కలపడంలో ఏపీకే ఫైల్స్ను వాడుతుంటారు. అయితే దీనిని సైబర్ నేరగాళ్లు తమకు అనుకూలంగా మార్చుకుంటూ అందులో వైరస్తో కూడిన సాఫ్ట్వేర్ను తయారు చేస్తున్నారు. ఈ ఫైల్స్ను అమాయకుల సెల్ఫోన్లకు పంపిస్తున్నారు. తెలియని వాళ్లు ఈ ఫైల్స్ను క్లిక్ చేయడంతో ఆ ఫోన్లో నేరగాళ్లు తయారు చేసిన హ్యాకింగ్ సాఫ్ట్వేర్ ఇన్స్టాల్ అవుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే లింక్స్ను క్లిక్ చేయవద్దని పోలీసులు సూచిస్తున్నారు. ఏపీకే ఫైల్స్తో బ్యాంకు ఖాతాలతో పాటు సెల్ఫోన్లోని ఇతర ముఖ్యమైన డాటాను సైతం నేరగాళ్లు అపహరించే అవకాశాలున్నాయని పోలీసులు సూచిస్తున్నారు. కొన్ని ఘటనలు.. ఆర్టీవో చలాన్ పేరుతో ఆర్టీఓఈ చలాన్.ఏపీకే పేరుతో ఒక యాప్ లింక్ 47ఏళ్ల వ్యక్తి మొబైల్కు వచ్చింది. దీనిని చూసి చలాన్ పడిందేమో చూద్దామని ఓపెన్ చేసిన వెంటనే యాప్ ఓపెన్ అయింది. దీంతో తెలియక ఇన్స్టాల్ చేసుకున్న వెంటనే అతని హెచ్డీఎఫ్సి అకౌంట్ నుంచి రూ.1.82లక్షలు పోయినట్లు బాధితుడు తెలిపారు. నగరానికి చెందిన మరో వ్యక్తికి ఇదే యాప్ లింక్ రాగా అతను ఓపెన్ చేసి ఇన్స్టాల్ చేయగానే తన అకౌంట్ నుంచి రూ.1లక్ష పోయినట్లు బాధితుడు ఫిర్యాదు చేశారు. కోర్ట్ ఆర్డర్ ఆర్టీవో ఏపీకే, పిఎం కిసాన్. ఏపికె పేరుతో ఇద్దరు బాధితులకు వేరు వేరుగా వచ్చిన రెండు లింకులను చూసిన బాధితులు వాటిని ఓపెన్ చేశారు. దీంతో ఎస్బీఐ బ్యాంక్ అకౌంట్ నుంచి రూ.2.03 లక్షలు కొట్టేయగా , మరో బాధితుడి ఖాతా నుంచి రూ.4.85లక్షలు సైబర్నేరగాళ్లు కొట్టేశారు. ఓ రైతు ఫోన్కు ఆర్టీవో చలాన్.ఏపీకే ఫైల్ను పంపించిన సైబర్నేరగాళ్లు అతని ఖాతాలో నుంచి రూ. 5.65 లక్షలు కాజేశారు. వాట్సాప్ నంబర్కు ఆర్టీవో చాలన్. ఏపీకే పేరుతో లింక్ రావడంతో ఆర్టీఓకు సంబంధించిందని భావించిన బాధితుడు దానిని క్లిక్ చేయడంతో అతని హెచ్డీఎఫ్సీ ఖాతాలో నుంచి రూ. 5.65 లక్షలు ఖాళీ అయ్యాయి. మల్కాజిగిరికి చెందిన బాధితుడి ఫోన్కు హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్ పేరుతో మేసేజ్ పంపించారు. అందులో హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీ.ఏపీకే ఫైల్ ఉండడంతో ఆ మేసేజ్ను క్లిక్ చేశాడు. అయితే కొద్దిసేపట్లోనే ఆయన హెచ్డీఎఫ్సీ బ్యాంకు ఖాతాలో నుంచి దఫ దఫాలుగా రూ. 2 లక్షలు ఖాళీ అయ్యాయి.

## హైదరాబాద్‌లో యువతి ఆత్మహత్య..

హైదరాబాద్ : అనుమానాస్పదస్థితిలో ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన రాజేంద్ర నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. హైదర్‌గూడ ప్రాంతానికి చెందిన రమేశ్ కుమార్తె ఇషిక(29) ఉన్నత చదువుల కోసం అమెరికాకు వెళ్లి అక్కడే ఓ ప్రముఖ సంస్థలో ఉద్యోగం చేస్తుంది. అయితే ఈ ఏడాది జూన్ చివరి వారంలో ఆమె హైదరాబాద్ నగరానికి చేరుకుంది. వర్క్ ఫ్రం హోం విధానంలో పని చేస్తుంది. అయితే బుధవారం మధ్యాహ్నం ఇషిక తన గదిలో నుంచి బయటకు రాలేదు. దీంతో అప్రమత్తమైన తల్లి రాత్రి 7 గంటల సమయంలో బెడ్ రూమ్ వద్దకు వెళ్లి చూడగా, ఉరేసుకుని కనిపించింది. తల్లిదండ్రులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

## ఘనంగా బాపూజీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి ఉత్సవాలు

**హైదరాబాద్: అక్టోబర్ 3,:** పూజ్య బాపూజీ మహాత్మ గాంధీ మరియు శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి గారి జయంతి సందర్భంగా చంపాపేట్ డివిజన్ లో ఉన్నటువంటి గాంధీ విగ్రహానికి మరియు శాస్త్రి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటి డైరెక్టర్ మెగావత్ గణేష్ నాయక్ మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధంగా, అహింసా మార్గంలో పోరాడి, కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్రని చేస్తూ కోట్లాది భారతీయులకు స్వేచ్ఛ, స్వాతంత్రాన్ని అందించిన జాతిపిత మహాత్మా గాంధీ అని ఘన నివాళులు అర్పించారు. అదేవిధంగా సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమరయోధుడు,భారత మాజీ ప్రధాని దేశం గర్వించదగ్గ నాయకుడు, జై జవాన్ జై కిసాన్, అంటూ నిస్వార్థంగా నిరాడంబరంగా ప్రజాసేవలో తరించిన ఆదర్శప్రాయులు, ప్రపంచదేశాల ముందు దేశగౌరవాన్ని నిలిపి, దేశం కోసం జీవించి దేశం కోసమే మరణించిన భారతరత్న శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి గారి జయంతి సందర్భంగా దేశానికి వారు చేసిన సేవలను గుర్తు చేసుకొని వారికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి , గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్



గణేష్ నాయక్ , రవీందర్ గౌడ్ , కారుకొండ శివ , భాను ప్రసాద్, వెంకటేష్ ,రాము , వెంకటరమణ, శివ ,మహిళా నాయకురాలు యాదమ్మ , తదితరులు పాల్గొని గాంధీజీకి మరియు లాల్ బహదూర్ శాస్త్రి శాస్త్రి కి ఘన నివాళి అర్పించడం జరిగింది.

# ఘనంగా విజయదశమి

**కుటుంబ సమేతంగా మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి శమీ పూజ**

**పావురాలు వదిలి వేడుకలు ప్రారంభించిన మాజీ మంత్రి**

**ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గ్రామగ్రామాన దసరా సంబురాలు**

సూర్యాపేట, అక్టోబర్ 3 : సూర్యాపేట జిల్లా కేంద్రంలో గురువారం విజయదశమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నాపెద్ద తేడా లేకుండా ప్రతిఒక్కరూ నూతన వస్త్రా లు ధరించారు. ఇంటి గుమ్మాలను బంతిపూలతో అలంకరించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వేంకటేశ్వరస్వామి, సంతోషిమాత, వేదాంత భజన మందిరం, అయ్యప్పస్వామి, రామలింగేశ్వరస్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సాయంత్రం సూర్యాపేటలోని వేంకటేశ్వరస్వామి, అయ్యప్పస్వామి ఆలయాలతోపాటు సూర్యాపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో జమ్మిగడ్డలోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శమీ వేడుకల్లో మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి కుటుంబ సమేతంగా పూజలు చేశారు. వేదిక పైనుంచి పావురాలు, బెలూన్లను గాల్లోకి ఎగరేసి ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపా రు. జగదీశ్‌రెడ్డితో ప్రజలు, యువత పెద్ద ఎత్తున సెల్ఫీలు, ఫొటోలు దిగుతూ సందడి చేశారు. సంతోషిమాత ఆలయం ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన కైలాస శంకరులను దర్శించుకున్నారు. పట్టణ ప్రజలు సుమారు 70వేల మంది పాలపిట్టను తిలకించారు. భక్తులు కోరికలను ఓ చీటిపై రాసి జమ్మి చెట్టు కు కట్టారు. సూర్యాపేట సీఐ వెంకటయ్య ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, బీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్వర్లు, ఉప్పల ఆనంద్ పాల్గొన్నారు. విజయదశమి పండుగ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జమ్మి ఉత్సవాల్లో సంతోషిమాత దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కైలాస శంకరులను భక్తులు పెద్ద ఎత్తును దర్శించుకున్నారు. మున్సిపల్ కమిషనర్ హనుమంతరెడ్డి క్యూ లైన్లను ఏర్పాటు చేయించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శు లు నూకా వెంకటేశం, బ్రాహ్మండ్లపల్లి మురళీధర్, పబ్బా ప్రకాశ్, గోపారపు రాజు, బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

**ప్రజలకు విజయం కలగాలి**

నకిరేకల్, అక్టోబర్ 3: 'చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి. ఈ పండుగ రోజు అందరికీ విజయం కలగాలి' అని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆకాంక్షించారు. దసరా సందర్భంగా నకిరేకల్‌లోని సాయిబాబా గుడి, పట్టణంలోని వైఎస్ నగర్‌లో గురువారం జరిగిన విజయదశమి వేడుకల్లో చిరుమర్తి లింగయ్య పాల్గొన్నారు. జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు నవీన్‌రావు, ప్రధానకార్యదర్శి కేశవరాజు, మాజీ ఎంపీటీసీలు గుర్రం గణేశ్, రాచకొండ వెంకన్న, సీనియర్ నాయకులు పెండెం సదానందం, సోమ యాదగిరి, రావిరాల మల్లయ్య, సామ శ్రీనివాస్‌రెడ్డి, రాచకొండ శ్రవణ్, పేర్ల కృష్ణకాంత్ పాల్గొన్నారు.

**పూజల్లో మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల, గాదరి**

రామగిరి, అక్టోబర్ 3: మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి స్వగ్రామం ఉరుమడ్లలో, నల్లగొండ వీటీ కాలనీలో నిర్వహించిన శమీ పూజలో పాల్గొన్నారు. రాక్‌హిల్స్ కాలనీలో దుర్గామాత విగ్రహం వద్ద బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు భువనగిరి దేవేందర్ ఆధ్వర్యంలో తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్, కమల దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. 48వ వార్డు నాగార్జున కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శమీ పూజలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి పూజలు చేశారు.





## తిమ్మాజిపేట గోరిట గ్రామంలో గోరిట్ ప్రీమియర్ లీగ్ మరియు బతుకమ్మ వేడుకలు

**ముఖ్య అతిథిగా హాజరైన కూచుకుళ్ల రాజేష్ రెడ్డి:**

**హైదరాబాద్: అక్టోబరు 3:** మండలం గోరిట గ్రామంలో మొసలి శ్యామ్ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో మొసలి అలివేలమ్మ బాల్ రెడ్డి జ్ఞాపకార్థంగా గోరిట్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించడమే కాకుండా, గ్రామీణ స్థాయిలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడంతో సమాజానికి ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు. గెలుపొందిన క్రీడాకారులకు ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి బహుమతులను అందజేశారు. అదే విధంగా గ్రామంలో నిర్వహించిన బతుకమ్మ కార్యక్రమంలోనూ ఎమ్మెల్యే పాల్గొని ప్రజలను ఉత్సాహపరిచారు. బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలకు, క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్న యువకులకు కూడా ఆయన అభినందించారు. ఈ వేడుకల్లో మండల ప్రెసిడెంట్ వెంకట్ రామ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మల్లయ్య గౌడ్, నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

